సంపుటి: 1 | సంచిక: 231 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 21 మార్చి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# ఏపీ శాసనసభలో దాడులు

## జీవో నెం.1 రద్దుకు టీడీపీ సభ్యుల డిమాండ్

స్పీకర్ పోడియం వద్ద సరస్పర నినాదాలతో గందరగోళం
సుధాకర్ బాబు నెట్టివేడయంతో కిందపడ్డ బాలవీరాంజనేయస్వామి
బుచ్చయ చౌదరిని తోసేసిన మంత్రి వెల్లంపల్లి
ప్రివిలేజ్ కమిటీకి పంపాలంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ విజ్ఞప్తి

అమరావతి మార్చి20(యదార్థవాది) ఏపీ అసెంబ్లీలో ఉద్రిక్తత నెలకొంది. పోడియం వద్ద నిసనకు దిగిన టిడిపి ఎమ్మెల్యేలపై అధికార వైసిపి సభ్యులు దాడికి దిగారు. దీంతో టిడిపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి కిందపడ్డారు. ఎమ్మెల్యే బాలవీరాంజ నేయస్వామి, వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్‌బాబు మధ్య ఘర్షణ జరిగింది. శాసనసభలో చర్చ జరుగు తుండగా టీడీపీ సభ్యులు నిరసన తెలిపారు. అనంతరం టీడీపీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. దీనిపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వైసీపీకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు కూడా అక్కడికి మిగతా 2లో..

## సీఎం జగన్‌కు పిచ్చెక్కింది

- అసెంబ్లీ ఘన చరిత్రలో చీకటి రోజు
- దళిత ఎమ్మెల్యేపైనే దాడికి దిగుతారా
- జగన్ చరిత్రహీనుడుగా మిగిలిపోతారు



అమరావతి మార్చి20(నిఘా న్యూస్): శాసన సభలో టీడీపీ ఎమ్మెల్యే డోలా వీరాంజనేయ స్వామిపై దాడిని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండిరచారు. దళిత ఎమ్మెల్యేపై దాడి చేయడం పాశవిక చర్య మిగతా 2లో..




## సీఎం కేసీఆర్ దత్తత గ్రామంలో డబుల్ ఇండ్ల అమ్మకం

ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు



మర్కుక్ మార్చ్ 20 (యదార్థ వాది): సీఎం కేసీఆర్ దత్తత గ్రామం నరసన్నపేట గ్రామ ప్రజలు, గ్రామంలో జరుగుతున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అవకత వకల గురించి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. దీనిలో ముఖ్యంగా సర్పంచ్ మాధవి , మర్కుక్ మండల్ జడ్పిటిసి మంగమ్మ కొంతమంది గ్రామ పెద్ద మనుషులు కుమ్మక్కై, గ్రామస్తులు కానీ ఇతరులకు పంపిణీ చేయడం, వారి నుండి 50 వేల నుండి లక్షా 50 వేలు వసూలు చేయడం జరు గుతుందని వీటిపై వెంటనే చర్యలు చేపట్టి వారిని కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేశారు. దీనిలో మాచిరెడ్డి తిరుపతిరెడ్డి కాని గంటి నారాయణరెడ్డి వుడెం తిరుప తిరెడ్డి ఎక్కల దేవి ప్రశాంత్ ఏంబరి నరేష్ భూకల శ్రీశైలం భూకల సాయి గిల్క కిష్టయ్య గిల్క భాగ్యమ్మ గిల్క మహేష్ భూకల శిరీష సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌పై ప్రభుత్వం పిటిషన్.. 27కు వాయిదా



న్యూఢల్లీ,మార్చి20(యదార్థవాది) తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు నోటీసులు ఇచ్చేందకు సుప్రీం నిరాకరించింది. తెలంగాణకు సంబంధించి 10 బిల్లులను ఆమోదించలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం పంపిన ఆ బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదిం చేలా ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ సర్కారు పిటిషన్‌లో కోరింది. ఇందుకు మిగతా 2లో..


2లో..

## తెలంగాణ కోసం కష్టపడ్డాం.. ఇక దేశం కోసం..

బీఆర్ఎస్ శ్రేణులకు సీఎం కేసీఆర్ లేఖ

## ఉద్రిక్తంగా అంగన్వాడీల చలో విజయవాడ

- విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన
- నిరసనలపై ఉక్కుపాదం మోపడంపై లెఫ్ట్ ఆగ్రహం



విజయవాడ మార్చి20(యదార్థవాది) అంగన్వాడీలు చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తంగా మారింది. నగరంలకి రాకుండా వారిని అడ్డుకున్నారు. బారికేడ్లు పెట్టి నిర్బంధించారు. సోమవారం ఉదయం విజయవాడ ధర్నా చౌక వద్దకు చేరుకున్న వందలాది అంగన్వాడీలను పోలీసులు బలవంతపు అరెస్టులు చేశారు. దౌర్జన్యంగా పోలీసులు లాక్కెళ్లడంతో పలువురు మహిళలకు గాయాలయ్యాయి. పోలీసుల నిర్బంధాన్ని లెక్కచేయ కుండా అంగన్‌వాడీలు దూసుకుని వచ్చారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్టయిన వారిలో అంగన్వాడి యూనియన్, సిఐటియు నేతలు సిహెచ్.నర్సింగరావు, సుబ్బారావమ్మ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, తదితరులున్నారు. విజయవాడలో అరెస్ట్ అయిన అంగన్వాడి మహిళలతో పోలీస్ స్టేషనన్నీ కిక్కిరిశాయి. కళ్యాణ మండపాల్లో ను అంగన్వాడీలను నిర్బంధించారు. అయినప్పటికీ నిరసనకారులు తమ ఆందోళనలను పోలీస్ స్టేషన్లలో కొనసా గించారు. ఏలూరు రోడ్డు, పడవల రేవు, బిఆర్‌టిఎస్ రోడ్ లో అంగన్వాడీలు బైఠాయించి నిరసన చేపట్టడంతో కాసేపు ట్రాఫిక్ స్తంభించింది. అంగన్వాడీలపై ప్రభుత్వ దమనకాండను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు ఖండిరచారు. చలో విజయవాడకు తరలివస్తున్న అంగన్వాడీలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎక్కడికక్కడ అరెస్టుల పర్వం కొనసా గించారు. ఈ నేపథ్యంలో సిహెచ్.బాబురావు మాట్లాడుతూ సిఐటియు పిలుపుమేరకు ఆందోళనకు వస్తున్న అంగన్వాడీ మహిళలను దౌర్జన్యంగా అరెస్టులు చేయడం శోచనీయ మన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీల ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ల వద్ద మిగతా 2లో..

## బాబు ప్రభుత్వ హయాంలో అతిపెద్ద స్కామ్

స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పిచ్చ మోసం
అసెంబ్లీలో సీఎం జగన్



అమరావతి మార్చి20(యదార్థవాది) దేశ చరిత్రలో నిరుద్యోగులను మోసం చేసిన అతి పెద్ద కుంభకోణం స్కిల్ డెవలప్‌మెంట్ అని సీఎం జగన్ అన్నారు. సీమెన్స్ పేరుతో రాష్ట్రంలో అతి పెద్ద స్కామ్ జరిగిందని జగన్ అన్నారు. సీమెన్స్ పేరుతో రాష్ట్రంలో అతి పెద్ద కుంభకోణాన్ని చంద్రబాబు నడిపారని సీఎం జగన్ మిగతా 2లో..


2లో..

## నేడు కూడా..

ఈరోజు కూడా విచారణకు రావాలని కవితకు ఈడీ నోటీసులు

## కేసీఆర్‌కు బండి లేఖ



రాష్ట్రంలో ఫసల్ బీమా అమలు చేస్తే రైతులకు బాధలు ఉండేవి కాదని విమర్శ

హైదరాబాద్ మార్చి20(యదార్థవాది) అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ రాశారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో ఇప్పటివరకు సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించకపోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా అకాల వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులందరికీ యుద్ధ ప్రాతిపదికన పరిహారం అందించాలన్నారు. వ్యవసాయంలో అద్భుతాలు సృష్టించేందుకు రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందిస్తామని గతంలో మీరు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకం రూపకల్పన విషయంలో మీ నిర్లక్ష్యంవల్ల తెలంగాణ రాష్ట్రంలో ఏళ్ల తరబడి మిగతా 2లో..



**ముస్తాబాద్, మార్చి 20 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాసోల్ల పద్మ-దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా మండల జెడ్పిటిసి గుండం నర్సయ్య,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాదేవి పాల్గొని కంటి వెలుగు కార్యక్రమం చాలా గొప్పదని కంటి సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అద్దాలు ఇస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ బత్తుల గీతాంజలి,వైద్య బృందం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలకృష్ణ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొడ్డ దేవదాస్,పార్టీ సీనియర్ నాయకులు చందు, ప్రభుదాస్,రంజిత్,కర్రోళ్ల బాలయ్య,రాజనర్సు,ప్రవీణ్,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు రామస్వామి, అంకని మానస, నర్సింగం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్‌పద్మదుర్గాప్రసాద్ తెలియజేశారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

### 18వేల నగదు అందించిన పదవ తరగతి స్నేహితులు



**గంభీరావుపేట, మార్చి 20 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన కండెల స్వామి ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాగ, పదవ తరగతి 1997-98 బ్యాచ్ కి చెందిన స్నేహితులు తమ స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో, తమ స్నేహితుని కుటుంబానికి 18వేల రూపాయల నగదును మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్క పెల్లి బాలయ్య, ఆకునూరి రాజేందర్, పిట్లా బాబు, లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, బంగ్లా జగదీష్,ఎల్లం, కిషన్, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 నుండి.. గ్రామ గ్రామాన జన చైతన్య యాత్రలు




**ఖమ్మం, మార్చి 20 (యదార్థవాది):** ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు గ్రామ గ్రామాన సిపిఐ జన చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు తెచ్చే చర్యలకు పాల్పడుతుందని పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టేవిధంగా అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 నుంచి గ్రామ గ్రామానికి సిపిఐ పేరుతో మోటార్ సైకిల్ యాత్రలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల పాటు ఖమ్మంలో జరిగిన సిపిఐ సమావేశాల నిర్ణయాలను సోమవారం జరిగిన సమావేశంలో ఆయన వెల్లడించారు.

## తెలుగుదేశం ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ



**తిరుపతి, మార్చి 20 (యదార్థవాది):** తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయోత్సవ ర్యాలీ నాలుగు కాళ్ల మండపం నుంచి బండ్ల వీధి వైపుగా, గ్రూప్ థియేటర్స్, గాంధీ విగ్రహం సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు, ఎమ్మెల్సీగా గెలుపొందిన కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత రెండవ ప్రాధన్యత ఓటు వేసి విజయాన్ని అందించిన మేధావులైన విద్యావంతులకు పట్టభద్రులకు గెలుపుకు కృషి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో మూడు స్థానాలుకు మూడు స్థానాలు తెలుగుదేశం పార్టీని పట్టభద్రులు గెలిపించారు. వైయస్సార్సీపి పార్టీ ఎన్ని దొంగోట్లు చేర్చి అర్హత లేని వ్యక్తులను తీసుకొచ్చి ఎలక్షన్ బూతులు దగ్గర దొంగ ఓట్లు వేయించారు. ఇది ఏమిటని ప్రశ్నిస్తే వారిని అక్రమంగా అరెస్టులు చేసి తరలించారు. జగన్ రెడ్డి అరాచకాలు ప్రజలు గమనిస్తూ ఉన్నారని ఆయన అన్నారు, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగుణమ్మ మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎన్నికల్లో తిరుపతి నియోజకవర్గంలో భారీగా దొంగ ఓట్లు తో బూతుల్లో జొరబడడం మనం చూసాం. రాబోవు రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీనాయకులకుతగిన బుద్ధి చెప్తామని తెలిపారు. ఈకార్యక్రమంలోఎమ్మెల్సీదొరబాబుశ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి సూళ్లూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, వెంకటగిరి ఇంచార్జ్ కొరుగొండ్ల రామకృష్ణ సత్యవేడు ఇంచార్జ్ డా.హెలెన్ మాజీ మంత్రి పరస రత్నం, అనుబంధ కమిటీ నాయకులు కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ అధ్యక్షతన వాడి వేడిగా సాగింది. పలు శాఖలు అధికారులు పనితీరుపై ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలను ప్రజా ప్రతినిధులు సమావేశంలో చర్చించి ఆ సమస్యలను పరిష్కరించాలని ఆ శాఖలకు సంబంధించిన అధికారులను కోరారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆర్టీసీ బస్సుల సమస్యలను పరిష్కరించాలని ప్రస్తుతం ఎగ్జామ్స్ జరుగుతున్నందున పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆర్టీసీ అధికారులు తొందరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎంపీపీ బుర్రరేఖ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన సమస్యలను సంబంధిత అధికారులు ప్రతి ఒక్కటి నోట్ చేసుకొని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ చెరుకు కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలకు మూస పద్ధతులను కాకుండా ఆధునిక పద్ధతులలో ట్రైనింగ్ ఇప్పించి స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించాలని సూచించారు. రెవెన్యూ అంశంపై డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతుండగా ఎంపీటీసీ సీకాసాయి మాట్లాడుతూ మీరు మా సమస్యలను పరిష్కరించడం లేదని తహసీల్దార్ సమావేశానికి వస్తేనే మాట్లాడాలని లేకుంటే ఈ అంశంపై మాట్లాడవద్దని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మీపై అధికారి తహసీల్దార్ వస్తేనే ఈ అంశంపై చర్చిస్తామని చెప్పడంతో డిప్యూటీ తహసిల్దార్ సమావేశం నుండి వెళ్లిపోయారు. బలిజగూడ సర్పంచ్ వీరస్వామి మాట్లాడుతూ పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కొడుకు ప్రశాంత్



రెడ్డి సర్పంచుకు సమాచారం లేకుండా గ్రామంలో అభివృద్ధి పనులకు హామీలు ఇస్తున్నారని అలాకాకుండా ఎమ్మెల్యే మంచిరెడ్డి కేటాయిస్తే బాగుంటుందని అనడంతో నేతల మధ్య లొల్లి పుట్టింది. బిఆరెస్ నేతలు మాట్లాడుతూ పాదయాత్రలో భాగంగా ఎమ్మెల్యే కొడుకు ప్రశాంత్ రెడ్డి ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాల అభివృద్ధి పనులకు హామీలిస్తూ, నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఎవరు నిధులు కేటాయించిన దానినిస్వాగతించాలనికానీఅనవసర రాజకీయాలుచేయవద్దని మనందరికీ గ్రామ అభివృద్ధి ముఖ్యమని అన్నారు. బండరావిరాల సర్పంచ్ శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ గ్రామంలోఉన్నట్రాన్స్ఫార్మర్లనుండి వ్యవసాయా నికి గ్రామానికి విద్యుత్ సరఫరా అవుతుందని వ్యవసాయానికి సపరేట్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని గత రెండు మూడు సమావేశాలలో చెప్పినప్పటికీ సమస్య పరిష్కారంకావట్లేదని దీనివల్లరైతులుచాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏఈని కోరారు.టాక్స్ వసూళ్లలోబలిజగూడగ్రామంవందశాతం చేసి నెంబర్ వన్ గా ఉందని గ్రామ సర్పంచ్ ని అభినందించారు. సర్పంచ్ వీరస్వామి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం టాక్స్ వసూలు వంద శాతం చేస్తున్నమని అన్నారు. మండల పరిధిలోని మిగతా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు టాక్స్ వసూళ్ల శాతం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, ఎంపిడిఓ మమతా బాయ్ సర్పంచ్ లు చెరుకు కిరణ్ గౌడ్, పోచంపల్లి సుధాకర్ రెడ్డి కరిమెల వెంకటేష్ అంతటి యశోద, దూసరి సుజాత జక్క లావణ్య ఎంపీటీసీలు సీకా సాయి గౌడ్ బాల లింగస్వామి చేగూరి వెంకటేష్ కేశెట్టి వెంకటేష్ కో ఆప్షన్ సభ్యులు గౌస్ వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అటవీ అభివృద్ధి కోసం..

## కేంద్రం తీరును ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి




తిరుపతి ఎంపీ గురుమూర్తి

**తిరుపతి, మార్చి 20 (యదార్థవాది):** అటవీ పరిరక్షణ అభివృద్ధి కోసం పరిశోధన అభివృద్ధి పథకంలో భాగంగా చేపట్టబడిన కార్యకలాపాల వివరాలు, గత కొన్ని సంవత్సరాలలో అటవీ పరిరక్షణ అభివృద్ధి కోసం పరిశోధన, అభివృద్ధి పథకం ద్వారా కేటాయించి వినియోగించిన నిధుల వివరాలపై కేంద్రాన్ని ఎంపీ గురుమూర్తి ప్రశ్నించారు. అలాగే వాతావరణ మార్పుల ప్రభావాలకు సంబంధించి పథకం కింద ప్రభుత్వం ఏదైనా కార్యకలాపాలను చేపట్టిందా అలా అయితే, దాని వివరాలు కాకపోతే దానికి గల కారణాలు తెలుపగలరు అంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు పార్లమెంట్లో ప్రశ్నించగా అందుకు సమాధానంగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే సమాధానం ఇస్తూ అటవీ పరిరక్షణ, పర్యావరణ పరిశోధన మరియు అభివృద్ధి కార్యక్రమం క్రింద వివిధ పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు మొదలైన వాటికి గుర్తించబడిన నేపథ్య ప్రాంతాలపై పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తుందని నిధులు కూడా సమకూరుస్తుందని అన్నారు. గత మూడు సంవత్సరాలు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, వివిధ అంశాల పరిధిలో మొత్తం 22 పరిశోధన ప్రాజెక్టను మంత్రిత్వ శాఖ మంజూరు చేసిందని తెలియజేసారు. గత మూడేళ్లలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకం ద్వారా కేటాయించి విడుదల చేసిన నిధుల వివరాలు తెలుపుతూ 2019-20 సంవత్సరానికి కేటాయించిన మొత్తం 4.50 కోట్లు కాగా విడుదలైన మొత్తం 4.49 కోట్లు అని 2020-21 సంవత్సరానికి కేటాయించిన మొత్తం 3.00 కోట్లు కాగా విడుదలైన మొత్తం 2.58 కోట్లని 2021-22 సంవత్సరానికి కేటాయించిన మొత్తం 5.00 కోట్లు కాగా విడుదలైన మొత్తం 4.21 కోట్లని ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 2.50 కోట్లు కేటాయించగా 1.90 కోట్ల రూపాయలు విడుదల చేయబడింది అన్నారు. అలాగే "వాతావరణ మార్పు: దుర్బలత్వం, ప్రమాద అంచనా, ప్రక్రియ, తగ్గించడం అనుసరణ" అనే పథకం కింద నిర్దిష్ట పరిశోధన ప్రాజెక్టులకు మంత్రిత్వ శాఖ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న నేపథ్య రంగాలలో ఒకటి. గత మూడు సంవత్సరాలలో మొత్తం మూడు పరిశోధన ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయని తెలియజేసారు.

## పంటలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్, మార్చి 20 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మొన్న శనివారం రోజు కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక ప్రభుత్వాలు అంటూ మండిపడ్డారు. రైతుబంధును బూచిగా చూపిస్తూ రైతులకు ఎంతో మేలు చేసినట్టు మాట్లాడుతున్న ఈ ప్రభుత్వం కంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రైతులకు సబ్సిడీల రూపంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,అకాల వర్షాల వల్ల మరే విధంగా అయిన నష్టపోయిన రైతులకు త్వరగా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.ఈ రాబందుల పాలనలో పంటకు నష్టపరిహారం అందిన దాఖలాలే లేవని చత్తీస్గఢ్ లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు ఒక క్వింటాలకు బోనస్ గా 600 రూపాయలు ఇస్తూ రైతులను ధనికులను చేసే పని చేస్తే ఈ ప్రభుత్వం రైతులకు కనీసం మద్దతు ధర కాదు కదా క్వింటాలు పై మూడు నాలుగు కిలోలు ఎక్కువగా తూకం వేస్తూ రైతుల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు.ఇప్పుడైనా కేసీఆర్ ఫామ్ హౌస్ లో మొద్దు నిద్ర మాని సంబంధిత అధికారులతో ఏరియల్ సర్వే చేపట్టి పంట నష్టపోయిన రైతులకు త్వరగా నష్టపరిహారం అందించాలని, లేనియెడల రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, పోతుగల్ గ్రామశాఖ అధ్యక్షులు అనమేని రాజు,మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి,మాజీ ఎంపిటిసి తలారి నర్సింలు, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,కేసుగాని చంద్రమౌళి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష పత్రాల లీకేజీపై మండిపడ్డ కాంగ్రెస్



**తాండూరు, మార్చి 20 (యదార్థవాది)** టీఎస్పీ ఎస్సీ పరీక్ష పత్రాల లీకేజ్ పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు. ఏఐసిసి సభ్యులు యం. రమేష్ మహారాజ్ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, జడ్పిటిసి ధారాసింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి తాండూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ప్రశ్నపత్రాల లీకేజీపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అనుచరులే ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం నడిపించారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కష్టపడి చదువుకున్న విద్యార్థుల పరిస్థితి ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ విషయంపై పారదర్శకంగా విచారణ జరగాలంటే సిట్టింగ్ జడ్జితో కానీ, సిబిఐతో కానీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని అక్రమాలే కొనసాగుతున్నాయని, ప్రజలే బహిర్గతంగా చర్చిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ వర్గీయులే అక్రమ ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ పై అసలు దోషులను గుర్తించి, దోషులను పోలీసులు అదుపులో తీసుకునే వరకు నిరసనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ బస్వరాజ్, మాజీ వైస్ చైర్మన్ ఆలీం, సర్దార్ ఖాన్, నర్సిరెడ్డి,బాతుల వెంకటేష్,పరమేశ్వర్,తదితర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దుండ్రపల్లిలో కంటి వెలుగు శిబిరం

### శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్,ఎంపిటిసి



**బోయినిపల్లి, మార్చి 20 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని దుండ్రపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం కంటివెలుగు కశిబిరాన్ని స్థానిక సర్పంచ్ కందుల కరుణ, ఎంపిటిసి కంకణాల వనజ సంయుక్తంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దుండ్రపల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరం శుక్రవారం వరకు సేవాలందిస్తుందని, 18 సంవత్సరాలు దాటిన ప్రజలందరూ కంటివెలుగు క్యాంపుకు విచ్చేసి కంటి పరీక్షలు చేసుకోవాలని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, అందరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కెసిఆర్ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జె.సౌమిని సూపర్వైజర్ శశి కుమార్, ఉప సర్పంచ్ రవి వార్డు సభ్యులు మహేందర్ రెడ్డి,నరహరి ఏఎన్ఎంలుశ్యామల,మంజులఆశావర్కర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సన్నిధిలో జోగినిపల్లి దంపతులు



**వేములవాడ, మార్చి 20 (యదార్థవాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా,ప్రముఖ ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం బారాస రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు-శశికళ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి,స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, స్వామివారి లడ్డూప్రసాదాలను అందజేశారు.

## ప్రథమ చికిత్స పై అవగాహన



**తాండూరు, మార్చి 20 (యదార్థవాది) :** హఠాత్తుగా గుండె స్పందన ఆగిపోయిన వారికి సకాలంలో ప్రథమ చికిత్స అందించి బ్రతికించ గలమని డాక్టర్ గోపాల్ వెల్ల డించారు. తాండూరు మండల పరిధిలోని జిన్గుర్తి గ్రామం లోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రషీద్ ఆధ్వర్యంలో హఠాత్తుగా గుండె పోటుకు గురైన వారికి ప్రథమ చికిత్స ఏ విధంగా అందించాలి అనే విషయంపై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిక్షకులు డాక్టర్ గోపాల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మనిషి ఆకారంలో నమూనా ప్లాస్టిక్ బొమ్మను వైద్య సిబ్బందికి చూపించి, గుండె స్పందన హఠాత్తుగా ఆగిపోతే 108 వాహనం చేరుకునే లోపు, డాక్టర్లను సంప్రదించే వరకు ప్రాథమిక చికిత్స అందించే విషయంపై అవగాహన కల్పించారు. గుండెపై భాగాన రెండు చేతులతో ఐదు నుండి 6 సెంటీమీటర్ల లోతుగా 30 సార్లు ఒత్తాలని, తదనంతరం నోటితో నోటిలో శ్వాస రెండు సార్లు వదలాలని, మెడపై పల్స్ చూడాలని, ఊపిరిని గమనించాలని, ఊపిరి పల్స్ ప్రక్రియ, కొనసాగుతుంటే గుండె స్పందన ప్రారంభమైనట్లేనని వివరించారు. లేనిపక్షంలో మరల ఈ ప్రక్రియ కొనసాగిస్తూ ఉండాలని వెల్లడించారు. ఈ ప్రక్రియ మొత్తం రెప్పపాటు సమయం ఆలస్యం చేయకుండా రెండు నిమిషాలలో ముగించాలని పేర్కొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

పెద్ద శంకరంపెట మార్చి20 (యదార్థవాది) పెద్ద శంకరంపేట మండలం కమలాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులు గ్రామానికి చెందిన చాకలి సాయమ్మతో ప్రారంభించామని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నా మని తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లకు సిమ్ కార్డుల పంపిణీ



పెద్దశంకరంపేట మార్చి 20 (యదార్థవాది) పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నూతనంగా సిమ్ కార్డు పంపిణీ చేశామని ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈటెల జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



సికింద్రాబాద్ మార్చ్ 20 (యదార్థవాది) సికింద్రాబాద్ నియోజకవర్గము మెట్టుగూడ డివిజన్ లో బీజేపీ పార్టీ నాయకుడు మద్దెర్ల శ్యామసుందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్యామసుందర్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ తెలంగాణ పోరాట సమర యోధుడు, బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతి, ఆయన పుట్టిన రోజు దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తల సేమియా వ్యాధితో చిన్నారులు బాధపడుతున్నారని, బ్లడ్ కొరత కారణంగా వారి సహాయార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేసారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సమాజం పట్ల మన బాధ్యత గుర్తుచేస్తోందని, రక్తదానం కంటే గొప్ప సేవ మరొకటి లేదని, రక్తదానం ఖచ్చితంగా ఒకరి ప్రాణాలను రక్షించడంలో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శారదా మల్లేష్ నాగేష్ రెడ్డి, సాయి మహేష్, , విజయ్ రాజేష్, నాగేందర్ మహేష్, హనుమంతు అనసూయ మహిళ బిజెపి నాయకురాలు మల్లేశ్వ రపు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కార్డులు ప్రతి ఒక్కరు తీసుకోవాలి

**రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య**



దేవరుప్పుల మార్చి 20 (యదార్థవాది) దేవరుప్పుల మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు ప్రతి ఒక్కరు లేబర్ కార్డు తీసుకోవా లని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య సూచించారు. మండల కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల భవనంలో ఏర్పర్చిన మీటింగ్ లో సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు సోమయ్య అధ్యక్ష తన ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బిఎన్నే ఎస్ తీసుకోవాలని కోరారు. అనంతరం మండల ఉపాధ్య క్షుడిగా పుల్లిగిళ్ళ శోభన్ ప్రధాన కార్యదర్శిగా రాపాక యాదగిరి,కార్యద ర్శిగా బల్ల వెంకన్న,ప్రచార కార్యదర్శిగా ఎడవెల్లి శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బల్బుల శ్రీనివాస్,మండల ఇంచార్జీ కొమ్మగల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు భోజనం ఏర్పాట్లు చేశారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపే టలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, కొత్త కొండబాబు, యర్రంశెట్టి బాబ్జి, అనుకుల శ్రీకాంత్, బొల్లం రెడ్డి



రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, వెంపాటి రాజు, దిడ్డిశ్రీను, రాయి సాయి, నేదురి గణేష్, వెలిశెట్టి బుజ్జి, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, పంపన బోయిన అప్పాజీ, బొండా శ్రీనుబాబు, గొల్లవిల్లి రాజు, పుర్రె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి



**లీకులకు బాధ్యత వహించి కేటీఆర్ రాజీనామా చేయాలి**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావ్ దేష్ పాండే**

సంగారెడ్డి మార్చ్ 20 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రజల సంక్షేమం లేదనీ, కేసీఆర్ కుటుంబ సంక్షేమం ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ దేష్ పాండే అన్నారు. సోమవారం సంగారెడ్డి నటరాజ్ థియేటర్ ఎదురుగా టి ఎస్ పి ఎస్ డి పేపర్ లికేజ్ ను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరాకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత నీళ్లు నియామకాలు యువతకు ఉద్యోగాలు వస్తాయని అందరు అనుకున్నారని కానీ కేసీఆర్ కుటుం బంలో మత్రం నాలుగు ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. రాష్ట ప్రజలకు యువతకు నిత్యం మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. నేడు రాష్ట్రంలో లిక్కర్ స్కాం, ఉద్యోగాల స్కాంల ప్రభుత్వం ఉందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షాలను ఆంధ్ర పెత్తం దారులకు తకట్టు పెట్టిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రాష్ట నిరుద్యోగులను మోసం చేయడంలో కేసీఆర్ పాత్ర కీలకమని అన్నారు. యువత బతుకులతో చెలగాటం ఆడిన ప్రభుత్వంను భోర్ద పెట్టడం ఖాయమని అన్నారు . రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ స్కాం లా వ్ ప్రభుత్వన్ని సగనంపుటకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతు రుణమాఫి భోగాస్ యువతకు ఉద్యోగాలు భోగస్, దళిత బంధు బోగస్, ప్రాజెక్టులు బోగస్ అని పేర్కొన్నారు. అభివృద్ధి పేరు చెప్పి రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేస్తున్న ప్రభుత్వం ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో రాబోవు ప్రభుత్వం బిజెపి ప్రభుత్వ మని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు నాయకులు మందుల నాగరాజు రవిశంకర్ అంబాదాస్ కసిని వాసు, పవన్ కుమార్ ముదిరాజ్ ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పూజారి కోటమ్మకు ఎమ్మెల్యే నివాళి

***కోటమ్మ మృతి అమ్మవారి భక్తులకు తీరని లోటు**

కారేపల్లి మార్చి 20 (యదార్థవాది) కారేపల్లి మండల పరిధిలోని సీతారాం పురం గ్రామ పంచాయతీలో ఉన్న శాంతినగర్ గ్రామం వద్ద గల కాళీమాత దేవాలయం పూజారమ్మ కోటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం మృతురాలు కోటమ్మ పార్థివదేహానికి పూలమాల నివాళులర్పిం చారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అమ్మవారి దేవాలయం నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తూ అమ్మవారి భక్తులకు చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి కొంతమేర ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీటీసీలు ధరవత్ పాండ్య నాయక్ బాణోత్ రమేష్ నాయక్, మూడ్ జ్యోతి మోహన్ భూక్య సోని జామ్లు సర్పంచులు భూక్య రంగారావు, భానోత్ మారు సక్రు, మాలోత్ కిషోర్, మొగిలి ఆదినారాయణ బానోత్ కుమార్, ఎట్టి రజిని రామారావు, బాణోత్ సంధ్య రాందాస్, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, పర్సా పట్టాభి రామరావు, తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, అడప పుల్లారావు,



సుడిగాలి బిక్షమయ్యా, బాణోత్ సక్ర, బానోత్ రూప్ల, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, ఏఎంసి డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ నాయక్, ఉప సర్పంచ్ భూక్య చాంది, మండల యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హారు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి నాయక్, మైనార్టీ నాయకులు షేక్ గౌస్ పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు బాణోత్ వీరన్న (చక్రం), జాల సాంబ, ఆంగోత్ మత్రు నాయక్, యువ నాయకులు జూపల్లి రాము,కుమార్,రవీం దర్ తదితరులు ఉన్నారు.

# వరదరాజు స్వామి ఆలయ పునర్నిర్మాణం

**వైష్ణవ ఆగమ ప్రకారం ఏప్రిల్ 27న భూమి పూజ**



శ్రీకాళహస్తి మార్చి 20 (యదార్థవాది) శ్రీకాళహస్తిలోని శ్రీ ప్రసన్న వరదరా జుల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు కు భూమి పూజ కార్యక్రమాన్ని వైష్ణవ ఆగమ శాస్త్రం ప్రకారం సుముహూర్తం నిర్ణయించారు. టీటీడీ ఆగమ నిపుణులు పంచాంగం కర్త ప్రొఫెసర్ వేదాంతం విష్ణు భట్టాచార్యులు ను సంప్రదించారు. వారు వైష్ణవ ఆగమ నిబంధన ప్రకారం వరదరాజుల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు భూమి పూజ కు ఏప్రిల్ 27వ తేదీన సుముహూర్తం ఖరారు చేశారు. వరదరాజుల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా పురాతన ఆలయ పునాదులు తొలగింపు పనులను శ్రీకాళహస్తి ఆర్డిఓ రామారావు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి పరిశీలన చేశారు. తొలగిస్తున్న పురాతన రాళ్లు భద్రపరచడం నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను ఆర్డిఓ పలు కీలక సూచనలు చేశారు. దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పున ర్నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమం ఏప్రిల్ 27వ తేదీ చేయ నున్నందున ఈ లోపల వరదరాజు స్వామి గుడిలో వ్యర్థాలు అన్నిటిని తొలగించి పనికొచ్చే రాళ్ళను భద్రపరిచి క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యల చేపడతామని తెలిపారు. అలాగే కుప్పం నుంచి ఆలయ పునర్నిర్మాణానికి గ్రానైట్ రాళ్లను తెప్పించి శ్రీకాళహస్తి స్కిట్ కళాశాలలో శిల్పి వరకు మొత్తం చేయించి సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. భూమి పూజ అనంతరం ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరిగేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ బాలాజీ నాయక్, దేవస్థానం ఈ ఈ మురళీధర్,డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ కిషోర్ కుమార్ సూపరెంట్ లోకేష్ బాబు, అనుబంధ ఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన సంఘపు

కంగ్టి మార్చ్ 20 (యదార్థవాది) నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలో ఇటీవల కురిసిన పడగళ్ల వానలో నష్టపోయిన పంట చేలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ముర్కున్ జాల్ వాడగాళ్ల వానకు నేలకొరిగిన మక్కా,జొన్న పంట గురించి రైతుతో మాట్లాడి తెలుసుకున్నారు. పాల దశలో ఉన్న మక్కపంట నేలకొరవడంతో రైతు తీవ్రంగా నష్టపోయి నట్టు ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు చేయకపో వడం వల్ల రైతులకు పంట నష్టపరిహారం అందకుండా పోతుందని సంఘపు పేర్కొన్నారు. ప్రధానమంత్రి పథకాన్ని అమలు చేయకపోయినా సరే కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పంట నష్టం అంచనా వేసి రైతులకు పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు సాయిరాం, దత్తాత్రి, పండరి, గోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్ తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పేటలో ఈటల జన్మదిన వేడుకలు



పెద్ద శంకరంపేట్ మార్చి 20 (యదార్థవాది) బిజెపి రాష్ట్ర నాయకులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలను పెద్ద శంక రంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం మండల బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి గుర్తించుకున్నారు.అనంతరం పేట మండల బిజెపి అధ్యక్షులు కోన విట్టల్ మాట్లాడుతూ జనం మెచ్చిన నేత. ప్రజల సమస్యలను నిరంతరం పరిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడు ఈటెల రాజేందర్ అని ఆయన సేవల గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బిజెపి పట్టణ అధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల బిజెపి నాయకులు మంగలి కృష్ణ బండల శ్రావణ్ కుమార్. దమ్ము సాయిలు సురేష్ బూగూడాల కృష్ణ.కుమార్ అనిల్. సాయిలు. భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం నిందితుల అరెస్టు



గోకవరం మార్చి 20 (యదార్థవాది) తూర్పు గోదావరి జిల్లా ఇన్చార్జి ఎస్ పి .సుధీర్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ సిహెచ్ పాపారావు, రజిని ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి కదలి వెంకటేశ్వర పర్యవేక్షణలో గోకవరం ఎస్ ఎస్ శివ బాబు గంజాయి అక్రమ రవాణా జరుగుతుంది రాబడిన పక్క సమాచారంతో గోకవరం స్టేషన్ పరిధిలో చాకలి రేవు దగ్గరలో కొత్తపల్లి గ్రామం పెద్ద చెరువు వద్ద రామన్నపాలెం నుండి కొత్తపల్లి వచ్చి రోడ్డు రెండు వాహనాలలో గంజాయిని తరలిస్తుండగా వారిని పట్టుకుని తాసిల్దార్ విఆర్వో సమక్షంలో రెండు ప్లాస్టిక్ సంచులలో ఉన్న సుమారు 22 కేజీల గంజాయి, రెండు మోటర్ వాహనాలను, మూడు సెల్ ఫోన్లు, 4500 నగదు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకోవడమైనది. రాజా నగరం మండలం నందరాడ గ్రామానికి చెందిన పడాల కన్నబాబు, రంప చోడవరం మండలం చిన్న బీరం పల్లి గ్రామానికి చెందిన మలగల బాలరాజు, అడ్డతీగల మండలం భీముడు పాకల గ్రామానికి చెందిన కొనుతూరి కృష్ణ, గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తడాల నాగ రవితేజ అను నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరు గుతుందని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఇన్చార్జి ఎస్పీ, డిఎస్పీలు అభినందించారు.

## పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం



కోరుకొండ మార్చి 20 (యదార్థవాది) రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నాయకులతో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బలరామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీని బలోపేతం చేసి ప్రజలకు మరింత చేరువచేయాలని, పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవటమే ధ్యేయంగా మనమందరం కలిసి పని చేయాలని పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న ఈ దుష్ట పాలన అంత మొందించి ప్రజాపాలనకు నాంది పలకాలని తెలిపారు. అభివృద్ధికి దూరమై అంధకా రంలో కొట్టాడుతున్న నియోజకవర్గానికి సూర్యుని కాంతి వలె వెలుగులు తీసుకువచ్చి రానున్న ఎన్నికల్లో రాజానగరం నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం అని జన సైనికులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నేనా, నువ్వా అది వేరే వాళ్ళా అనేది, తర్వాత అది పవన్ కళ్యాణ్ చూసుకుంటారు. అధికార పార్టీ వాళ్ళు అంతర్గత విబేధాలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. మనం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ సమావేశంలో రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నేతలు, జనసైనికులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నర్సింహులపేట మార్చి 20 (యదార్థవాది) నర్సింహు లపేట మండలంలోని జయపురం గ్రామంలో ఎన్ ఆర్ ఐ ఈ జీ ఎస్ గ్రాంట్ నుంచి 5 లక్షల వ్యయంతో ముత్యాలమ్మ దేవత గుడికి సీసీ రోడ్డు పనులను సర్పంచ్ మండుల యాకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమ వుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బక్కమ్మ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అశోక్ రెడ్డి, లింగారెడ్డి, జంపాల బిక్షమయ్య వార్డు సభ్యులు ముత్యాలి, మంగమ్మ, యాకమ్మ, నారయ్య, రావుల శ్రీనివాస్, మల్లారెడ్డి, ఉప్పలయ్య వెంకన్న తదిత రులు పాల్గొన్నారు.




# అంగన్వాడీల అరెస్టు అప్రజాస్వామికం

**మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ బోసు బాబు**

గోకవరం మార్చి 20 (యదార్థవాది) తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు విజయవాడ తరలి వెళ్తున్న అంగన్వాడి మహిళలను గోకవరం పోలీసులు అడ్డుకొని స్టేషన్లో నిర్బంధించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని గోకవరం మాజీ జడ్పిటిసి సభ్యులు డాక్టర్ బోసు బాబు అన్నారు. అనంతరం గోకవరం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్నవారిని పలకరించి వారి సమస్యలు తెలుసుకు న్నారు. మీ సమస్యలు టిడిపి అధినేత చంద్రబాబుకి జ్యోతుల నవీన్ కి తెలియజేసి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో పరి ష్కరిస్తామని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ తరలి వెళ్లడానికి గోకవరం చేరుకున్న అంగన్వాడీ మహిళ లను స్టేషన్ కు తరలించడం వైఎస్సిపి ప్రభుత్వం నిరంకు శత్వం నకు నిదర్శనం.తక్షణం అంగన్వాడీలను విడిచిపెట్టాలి. వారు విజయవాడ వెళ్లి తమ డిమాండ్ల సాధనకు చేపట్టే కార్యక్రమంలో పాలుపంచుకోవ డానికి సహకరించాలని వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గోకవరం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ బోసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. టిడిపికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పై వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో దాడి చేయడాన్ని ఆయన సోమవారం మీడియా సమావేశంలో ఖండించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక తమ పార్టీ ఎమ్మెల్యేలపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడికి పాల్పడ్డారని రాష్ట్ర చరిత్రలోనే ఇది ఒక బ్లాక్ డే గా ఆయన అభివర్ణించారు. దేవాలయం లాంటి శాసనసభలోనే ఇలాంటి దాడి జరగడం వైసిపి ఫ్యాక్షన్ దుశ్చర్యలకు నిదర్శనమని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి శాసన సభ రికార్డింగ్ దృశ్యాలు వెంటనే విడుదల చేసి దాడికి పాల్పడిన వైసిపి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ఇలాంటి ఘటనలు గొడ్డలి పెట్టులా నిలుస్తాయని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెకానిక్ లకు.. శిక్షణతో పాటు సర్టిఫికెట్లు

### ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ వరదాంజనేయులు



**తిరుపతి, మార్చి 20 (యదార్థవాది):** మెకానిక్ లకు వారి వృత్తి నైపుణ్యతతో పాటు వారికి వృత్తి పరమైన గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణతో పాటు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ వైస్ ప్రిన్సిపాల్ వరదాంజనేయులు తెలిపారు.నెలవారి కార్యక్రమంలో భాగంగా సోమవారం గాంధీ భవన్‌లో తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ప్రధాన మంత్రి కౌశల్య వికాస్ యోజన పథకం క్రింద ప్రభుత్వం ఐటీఐ ఈ అవకాశాన్ని కల్పిస్తోందన్నారు.మెకానిక్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు గ్రూపుల వారిగా ఉచితంగా ఫోర్ వీలర్స్, టూ వీలర్స్ వెహికల్స్ తో పాటు పిట్టర్,ఎలక్ట్రికల్ విభాగాలలో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ కల్పిస్తామని తెలిపారు. టెన్త్ ఉత్తీర్ణతతో పాటు టెన్త్ ఫెయిల్ అయిన వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని మెకానిక్‌లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.సెల్వరాజ్, వై. బాలక్రిష్ణ, తిరుపతి టూవీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి, కార్యదర్శి మల్లేశ్వరన్ జితేందర్, సురేష్,మణికంఠ,నరేంద్ర, మెకానిక్స్ పాల్గొన్నారు.

## గుంటూరు రైల్వే పనులకు 125 కోట్లు




**చిలకలూరిపేట, మార్చి 20 (యదార్థవాది):** సికింద్రాబాద్, నంద్యాల, విజయవాడ, తెనాలి నాలుగు వైపుల నుండి గుంటూరు జంక్షన్ ద్వారా ట్రాఫిక్‌ను ఎదుర్కోవడానికి ప్రస్తుతం ఉన్న అడ్డంకులను నివారించడానికి గుంటూరు రైల్వేస్టేషన్ పునర్నిర్మించడానికి 125 కోట్లు. మంజూరు చేసినందుకు గుంటూరు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. 2022-23 సంవత్సరానికి కేంద్రం మంజూరుచేసిన నిధులకు గాను కేంద్ర ఆర్ధికమంత్రికి కృతజ్ఞతలు తెలియచేసిన గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ ప్యాసింజర్ రైళ్లకు ,ఎక్స్‌ప్రెస్ రైల్వస్, గూడ్స్ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండ 24 గంటలు మెరుగుపరచడానికి, రైల్వే ప్లాట్ ఫామ్స్ కోసం ఈ నిధులు అవసరమవుతాయని పేర్కొన్నారు, రైల్వే గుంటూరు స్టేషన్ తో పాటు, మంగళగిరి స్టేషన్‌ను అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాన్ని లక్ష్మీ నరసింహస్వామి భక్తులలు తరపున కృతజ్ఞతలు ఆయన తెలిపారు, గుంటూరు, దాని పరిసర ప్రాంతాల ప్రజలు సౌకర్యాలు వినియోగించుకునేలా, నిర్ణీత కాల వ్యవధిలోపే పనులను పూర్తి చేయాలని నేను రైల్వే మంత్రికి ఆయన సూచించారు.

## ప్రమాదంలో గాయాలపై పోలీసులకు అవగాహన

### రాచకొండ కమిషనర్ డిఎస్ చౌహాన్



**హయత్ నగర్, మార్చ్ 20 (యదార్థవాది):** రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కాపాడే ప్రక్రియపై కామినేని ఆసుపత్రిలో ప్రపంచ హెడ్ ఇంజ్యూరీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ సిబ్బంది కోసం హెడ్ ఇంజ్యూరీ సీపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ప్రారంభించారు. హైదరాబాద్ ఎల్‌బినగర్‌లోని కామినేని ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది. తలకు గాయాలైన సందర్భంలో ఎలా వ్యవహరించాలి. అత్యవసర పరిస్థితుల్లో కార్డియో పల్మనరీ రిసిసిటేషన్ నిర్వహించడానికి పోలీసు అధికారులకు అవసరమైన అవగాహన నైపుణ్యాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ అవగాహనా సదస్సులో ముఖ్య అతిథులు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపీఎస్ ఎల్బీ నగర్ డీసీపీ డి. సాయిశ్రీ ఎల్బీ నగర్ డీసీపీ (ట్రాపిక్) డి.శ్రీనివాస్ ఎల్బీనగర్ ఏసీపీ శ్రీధర్ రెడ్డితో పాటుగా హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది హాజరయ్యారు.

సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ నిరసన దీక్షలో రామంత పూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు, హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షులు కక్కిరేణి హరీష్ ఉప్పలఅసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, ముత్తినేని జగదీష్, చింతోజు శ్రీనివాస చారి, రేపు నరసింహ కురుమ, వేములకొండ సోమశేఖర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి

కుమార స్వామి,ఉలు గొండ నారాయణదాసు, ఇలిటం నరసింహారెడ్డి, పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి, కందగట్ల దయానంద రెడ్డి, అల్లాడి నిరంజన్ గౌడ్, తాళ్ల మంగా, వీణ, తమ్మలి రవి, కల్మకల లింగం, జెట్ట సాయి ధీరజ్, హబ్సిగూడ, రామంతపూర్, డివిజన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



### జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు

**గార్ల, మార్చి 20 (యదార్థవాది)** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు అన్నారు. గార్ల మండల కేంద్రంలోని స్థానిక వర్తక సంఘం భవనంలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల ప్రజాప్రతినిధుల సర్పంచుల సన్నాక సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పంచాయితీల్లో ఇంటింటికి ప్రచారం చేసి టిఆర్ఎస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకే తాను ఈ సన్నాహక సమావేశానికి హాజరైనట్లు వివరించారు ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య కార్యకర్తలు సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. 50 శాతం మహిళలు స్థానిక సంస్థల్లో గెలుపొందారని ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం గణతేనని కొనియాడారు. 10 గ్రామపంచాయతీలను ఒక్కొక్క ఇంచార్జిని ఏర్పాటు చేశారు గార్ల మండలానికి ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ నిధులు నిధుల నుండి 87 సీసీ రోడ్లకు గాను నాలుగు కోట్ల 10 లక్షల రూపాయలు మంజూరు చేసి ప్రొసిడింగ్ తీసుకున్నట్లు ఆమె వివరించారు. రెండు నెలల్లో పూర్తి చేస్తామని ఆమె అన్నారు ఆత్మీయ సమ్మేళన సభకు జిల్లా మంత్రి గారు సత్యవతి రాథోడ్ ఎంపీ కవిత హాజరవుతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగావతి లక్ష్మణ్ నాయక్ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ సర్పంచ్ అజ్మీరా బన్సిలాల్ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మోతిలాల్ రైతు సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ మర్రి గూడెం వేట వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ అమర్చంద్ సర్పంచ్ భూక్య బుజ్జి కోప్స్ సభ్యులు ఖదీర్ బాబా 20 పంచాయతీల సర్పంచులు గ్రామపంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల నడ్డి విరుస్తున్న బీజేపీ




### ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలి

**పెబ్బేరు, మార్చి 20 (యదార్థవాది)** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, పేదల నడ్డి విరుస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు విమర్శించారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో సీఐటీయు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియూ మండల అధ్యక్షుడు శాంతమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వ కార్మిక,రైతు ప్రజావ్యతిరేక విధానాలను అందరూ ప్రతిఘటించాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ల సంపద విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచిపేదలపై మోయలేని భారం మోపారని అన్నారు.ఉపాధి హామీకి బడ్జెట్‌లో 29 వేల కోట్ల నిధులు కోత పెట్టడంతో ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తుందని అన్నారు.ఈ విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక, కర్షక సంఘర్షణ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున రైతులందరూ కదలి ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.తదితర డిమాండ్స్‌తో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హవాజ్ జిల్లా కన్వీనర్ పెద్ద ఖాజా,అంగన్ వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రాధ, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాములు,గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్,హమాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు, రాజు, రవి, భగవంతు, సిఐటియూ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల ప్రచారంపై.. అబద్ధపు ప్రచారాన్ని నమ్మవద్దు



- దేవస్థాన సేవా సమితిలో కొత్త వారికి సభ్యత్వం
లిదేవాలయాలను పునర్ నిర్మిస్తాం
- వై.శంకర్ గౌడ్ మేనిఫెస్టో విడుదల

**బాగ్ అంబర్ పేట్, మార్చ్ 20 (యదార్థవాది):** అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికల్లోత్రిశూలం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని వై.శంకర్ గౌడ్ ప్యానల్ అభ్యర్థులు సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం అంబర్ పేటలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో త్రిశూలం ప్యానెల్ నుంచి మేనిఫెస్టో నువ్వు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న వై.శంకర్ గౌడ్ ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు సంయుక్త కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్ లు మాట్లాడారు. తమ ప్యానెల్ ను గెలిపిస్తే అంబర్ పేట పుర ప్రముఖులతో కమిటీ వేసి వారి సలహా మేరకు విధివిధానాలను రూపొందించి నూతన సభ్యత్వాన్ని చేపడతామని తెలిపారు. బుర్జు గల్లీలోని హనుమాన్ దేవాలయాన్ని, బొడ్రాయి, పోచమ్మ దేవాలయాలను పునర్ నిర్మిస్తామని వారు వెల్లడించారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా అందర్నీ ఏకతాటిపై తీసుకొచ్చి ఆలయానికి పునర్ వైభవాన్ని తీసుకొని వస్తామని తెలిపారు. ఈసారి త్రిశూలం ప్యానెల్ నుంచి పోటీ చేసే అభ్యర్థులు వచ్చేసారి ఎన్నికల్లో కొత్త వారికి అవకాశం ఇస్తూ పోటీ చేయవద్దని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పోటీ ప్యానెల్ సభ్యులు గత కమిటీ చేసిన అభివృద్ధి పనులను విస్మరించి, అన్ని పనులు తామే చేసినట్లు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. పోటి ప్యానల్ సభ్యులు తామే దేవాలయానికి 41 లక్షల రూపాయల నిధులు సేకరించినట్లు చెప్పుకుంటున్నారని, ఇది పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. గతంలో ఉన్న కమిటీ వారు సమకూర్చి ఇచ్చిన నిధులు కూడా కలుపుకొని వారు చెప్పుకుంటున్నారని, ఇది సభ్యులు గమనించాలని వారు కోరారు. గతంలో ఎన్నికైన కమిటీలను ఆరుగురు సభ్యులగాను ఇద్దరు మాత్రమే వారి రాజకీయ పబ్బం కోసం ప్రాకులాడుతూ కనీసం దేవాలయానికి సరైన అర్చకులను, వాచ్ మెన్ ను నియమించడంలో విఫలమైనారని వారు ఆరోపించారు. ఈనెల 26వ తేదీ ఆదివారం జరుగుతున్న ఎన్నికల్లో త్రిశూలం గుర్తుకు ఓటు వేసి తమ ప్యానెల్ ను ఆశీర్వదించాలని వారు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

**ఖమ్మం, మార్చి 20 (యదార్థవాది)** అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎకరా మొక్కజొన్నకు 50 వేల పరిహారం ఇప్పించాలని వామపక్ష రైతు సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మంజిల్లాలో దాదాపు 90 వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని ఇంకో నెల రోజుల్లో పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షాల కారణంగా మొక్కజొన్న రైతులు పూర్తిగా నష్టపోయారని వారు తెలిపారు. ఎకరాకు రూ. 40 వేల నుంచి రూ.50 వేల పెట్టుబడి అయిందని ఇందులో కౌలు రైతులు ముందస్తు కౌలు చెల్లించి పంటలను సాగు చేశారని వారు తెలిపారు. జిల్లాలో మొత్తం పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించేలా సిఫారసు చేయాలని కోరారు. వడగండ్ల వాన, ఈదురు గాలులు రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బ తీశాయని, రైతులు అప్పుల పాలయ్యారని ఈ సందర్భంగా వామపక్షాల నేతలు కలెక్టర్ విపి గౌతమ్‌కు వివరించారు. ఖమ్మంజిల్లాలో రైతాంగం పరిస్థితి ప్రభుత్వానికి తెలియజేస్తానని కలెక్టర్ వామపక్ష నేతలకు హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**హయత్ నగర్, మార్చి 20 (యదార్థవాది):** గౌరెల్లి బాచారం బండరావిరాల గ్రామాల దారులు సరాసరి నరకానికి రహదారులుగా మారాయి. ఆయా గ్రామాలలో కంకర మిల్లులకు సంబంధించిన టిప్పర్ లారీల అదుపు అసాధ్యంగా మారిందంటున్న పోలీసులు స్థానిక గ్రామాల ప్రజలు. భారీ వాహనాల రాకపోకల వల్ల ఆ గ్రామాల దారులన్నీ గుంతల మయం కావడమే కాక టిప్పర్ల నుండి జారిపడే కంకర రాళ్ళ వల్ల ద్విచక్ర వాహన దారులకు ప్రాణాపాయంగా మారిందంటున్న గ్రామస్థులు. గతంలో కంకర లారీ చక్రాల క్రింద నలిగిన ప్రాణాలెన్నో. తాజాగా గౌరెల్లి సమీపంలో సోమవారం అర్ధ రాత్రి జరిగిన ఓ రోడ్డు ప్రమాదం అందుకు ఉదాహరణ. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంకు రమేష్(32) అనేయువకుడు అక్కడి కక్కడే మరణించాడన్నారు. అర్ధ రాత్రి పన్నెండున్నర గంటల సమయంలో హొండా యాక్టివ్ బండిపై అతి వేగంగా వెళ్తూ గౌరెల్లి క్రషర్ రోడ్డు వద్ద గుంతలు కంకర రాళ్లను తప్పించుకుంటూ అదుపు తప్పి బోల్తా పడిపోయిన రమేష్ అక్కడి కక్కడే మృత్యు వాత పడ్డాడని అన్నారు. అటుగా వెళ్తున్న కొందరు స్థానిక గ్రామస్థులు సంఘటన సమాచారాన్ని మృతుడి బంధువు మేదరి శ్రీనివాస్ కు తెలియజేసారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరున్న పోలీసులు. శ్రీనివాస్ పిర్యాదును నమోదు చేసి పంచనామా నిర్వహించామని తదుపరి విచారణ నిమిత్తం కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నామని అతివేగమే ప్రమాదానికి కారమని ఇన్స్పెక్టర్ డీ శ్రీనివాస రావు తెలిపారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు.



**మహబూబ్ నగర్, మార్చ్ 20 (యదార్థవాది):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ప్రజలవద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిర్యాదులను ప్రత్యక్షంగా తానే స్వీకరిస్తూ పిర్యాదు దారులతో నేరుగా మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేశారు. మండల స్థాయిలో పరిష్కరించాల్సిన ఫిర్యాదులను సంబంధిత తహసీల్దార్,ఎం పి.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదుల పరిష్కారించలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాస్థాయి అధికారుల ద్వారా పరిష్కారం అయ్యే ఫిర్యాదుల విషయంలో సంబంధిత జిల్లా అధికారిని తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులు పరిష్కరించాలని ఆదేశించారు. గత సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు కాగా, ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద మొత్తంలో పిర్యాదుదారులు వచ్చారు. ఈ ఫిర్యాదులలో వ్యక్తిగత సమస్యలతో పాటు, భూములకు సంబంధించినవి, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, తదితర అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు అందాయి. ఆర్డిఓ అనిల్ కుమార్, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, డిఆర్డిఓయాదయ్య, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## వడగండ్ల వానతో కర్షకుల కన్నీరు



**గంభీరావుపేట, మార్చి 20 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా,గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతుల పంట పొలాలవద్దకు నర్మాల గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ధ్యానబోయిన రాజేందర్, వ్యవసాయ అధికారులతో కలిసి దెబ్బతిన్న వరి, మామిడి పొలాలను పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించి నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సర్పంచ్ రాజు సూచించారు. నర్మాల గ్రామానికి చెందిన ఎడబోయిన రత్నాకర్ కు చెందిన 3ఎకరాల వరి పూర్తిగా వడ్లు చిత్తి పోయి తెల్లగా మారి పంట నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలనిరత్నాకర్ కోరారు. రైతుబంధు అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ, పకృతి వైపరీత్యంతో పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందనితెలిపారు. వీరి వెంట ఏఈఓ ప్రవీణ్ కుమార్,మండల బి ఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షులు రత్నాకర్, వార్డు సభ్యులు అనిల్, గ్రామ వీఆర్ఏలు శ్రీనివాస్, కిష్టయ్య, రైతులు తదితరులు ఉన్నారు.



## మేడిపల్లిలో తెలుగుదేశం ప్రచారం

పిర్జాదిగూడ మార్చి 20 (యదార్థవాది) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తెలుగుదేశం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ కుతాడి నర్సింహ సోమవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ పాదయాత్రలో భాగంగా ఐదవ రోజున సాయినాథ్ కాలనీ, క్రాంతి కాలనీలలో తెలుగుదేశం కరపత్రాలను పంపిణీ చేస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు, భాస్కర్ రెడ్డి, ఖాదర్, చాంద్ పాషా కే. రాములు, వసంత, సువర్ణ సుజాత కృష్ణవేణి సుబేదాబేగం సుల్తానా బేగం, ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

## వివి ప్యాడ్ లను పకడ్బందీగా తరలించాలి



మహబూబాబాద్ మార్చి 20 (యదార్థవాది) జిల్లాలోని ఈవీఎం గోడౌన్ ను సోమవారం సందర్శించిన కలెక్టర్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 578 ఎం2 లైప్ వి.వి.ప్యాడ్ లను జిల్లా నుండి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టి పకడ్బందీగా తిరుపతి ఈసీఐఎల్ ఫ్యాక్టరీకి తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ విభాగం తహశీల్దార్ అనురాధ బాయి, మహబూబాబాద్ తహశీల్దార్ నాగ భవాని, డిప్యూటీ తహసీల్దార్ గణేష్, సిబ్బంది బషీర్, రంజిత్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ గిరిని పరామర్శించిన ఎమ్మెల్యే



హబ్సిగూడ, మార్చి 20 (యదార్థవాది) హబ్సిగూడ డివిజన్ లోని గణేష్ నగర్ లో ప్రేరణ సంస్థ అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారులు ఇంజనీర్ గిరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పరామర్శించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్, డాక్టర్ బి.వి చారి, మేకల ముత్యం రెడ్డి, కనకయ్య, నంది కంటి శివ, కొంగల శ్రీధర్, లింగా నాయక్, రవి నాయక్, నరేందర్ నాయక్, వెంకట సాయి, పుట్ట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో ఇంటింటికి తెలుగుదేశం



కూకట్ పల్లి మార్చి 20 (యదార్థవాది) కెపిహెచ్ బి డివిజన్ బి భగత్ సింగ్ నగర్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెదేపా జాతీయ అధికార ప్రతినిధి, మల్కాజిగిరి పార్లమెంట్ పరిశీలకులు తిరునగరి జ్యోత్స్న పాల్గొని ఇంటింటికి తిరిగి తెదేపా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రం అందించి అభివృద్ధి అంటేనే తెలుగుదేశం అని తెలిపారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకురాలు, ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, చిరుమామిళ్ళ ఉమా,సుబ్బారావు, సిరివరపు మధు,అన్నే సుబ్బరామశాస్త్రి,కిషోర్ కేతినేని రామకృష్ణ,రామకృష్ణ మైనేని, రమాదేవి కాకర్ల గోపికృష్ణ,ఆర్ కే మోరంపూడి,కర్నాటి ఉష,కొల్లూరి శ్రీదేవి,సునీత మణెమ్మ, అట్లూరి ప్రవీణ్,అశోక్ కంఠమనేని, శ్రీనివాస్ నాని, ఆనంద్, సాయి నాగార్జున అజయ్, హేమంత్ గౌడ్, మణికంఠ, అవినాష్, కార్తీక్, అంకమరావు, పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**



నర్సింహులపేట మార్చి 20 (యదార్థవాది) మండలంలోని కొమ్ముల వంచ గ్రామంలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి ధ్వంసమైన పంటలను పరిశీలించిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్. సోమవారం సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పంట నష్టాన్ని పరిశీలిస్తున్నారని అపార నష్టంతో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు చాలా నష్టపోయారు అని అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం జరిగిన నష్టం.మళ్లీ ఇది రెండోసారి. వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సర్వే చేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి 50 వేల ఆర్థిక సాయం అందజేయాలని, సీఎం కేసీఆర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ వివేక్, ఎంపీటీవో సత్యనారాయణరెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదాం దేవేందర్, జిల్లా నాయకులు టేకుల యాదగిరి రెడ్డి, రైతు సమన్వయ జిల్లా నాయకులు తోట సురేష్, సల్లు వెంకన్న, వైస్ ఎంపీపీ దేవేందర్ నాయక్, రైతులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ కబ్జాలో అసైన్డ్ భూమి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు భూ బాధితుల వినతి**



హన్మకొండ మార్చి 20 (యదార్థవాది) హసన్‌పర్తి మండలంలోని దేవన్నపేట (సుబ్బాయపల్లి) గ్రామంలో సర్వే నెంబర్ 190 లొ గత కాంగ్రెస్ ప్రభుత్వం దళిత నిరుపేద కుటుంబాలకు ఆరు ఎకరాల 30 గుంటల భూమిని ప్రభుత్వం అసైన్ చేసింది. విఅమాయక దళిత కుటుంబాలను మాయ మాటలు చెప్పి అట్టి భూమిని కాజేయాలని,ఆ భూమిపై కన్నేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులైన శ్రీనివాస్ గౌడ్ గోపాల్ రెడ్డి తదితర భూ మాఫియా కలిసి దళితుల ప్రమేయం లేకుండా, పొర్జరి సంతకాలతో భూములను అమ్మినట్టు నకిలీ పత్రాలను సృష్టించుకొని,వ్యవసాయ సాగుభూమిని ప్లాట్లగా మార్చి,పక్కన వున్న మిగత ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని సైతం కబ్జాచేసి కోట్ల రూపాయలను గడిస్తున్న రియల్ మాఫియాపై తక్షణమే చర్యలు తీసుకోని,అసైన్డ్ దారుల భూములను కాపాడాలని,ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్ లు, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు భూ బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రియల్ ఎస్టేట్ భూ మాఫియా అసైన్డ్ పేదల భుములను సైతం వదలకుండా రియల్ దందా చేస్తుందని,ప్రశ్నించిన పేదలపై అక్రమ కేసులు పేదుతున్నరన్నారు. 190 సర్వే నెంబర్ లో ఉన్న భూమిని కాపాడి ,అసైన్డ్ ధారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివియంసి సభ్యులు సింగారపు రవి ప్రసాద్, అసైన్డ్ భూ బాధితులు సందెల ఆదాం,సందేల రత్నం,మేకల భాగ్య,జన్ను పరంజ్యోతి, నందిపాక ఇస్తారి,తిక్క రాధ, శ్రీనివాస్, తిక్క ప్రవీణ్,సురేష్, సందెల అయిలమ్మ,సందెల కొమురమ్మ, నందిపాక రాధ,మరియమ్మ, కట్టయ్య ,బిక్షపతి, రత్నాకర్, కృష్ణ,హరిష్, బాబు, అనిల్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై నివేదికలు పంపండి

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక**



మహబూబాబాద్, మార్చి,20 (యదార్థవాది) అకాల వర్షాలకు కోల్పోయిన పంటల వివరాలపై నివేదికలు తక్షణం అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అకాల వర్షాలకు జరిగిన పంట నష్టం పై సంబంధిత రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన తదితర శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అకాల వర్షాలకు పంటలు, ఆస్తి ప్రాణ నష్టం జరిగినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడం, కూలి పోవడం, ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు చేపట్టి విద్యుత్తు సరఫరా నిలిచిన ప్రదేశాలను తక్షణం సందర్శించి పునరుద్దరించాలన్నారు. జిల్లాలో తొర్రుర్, దంతాలపల్లి, పెద్ద వంగర, నెల్లికుదురు, కేసముద్రం, గూడూరు తదితర మండలాలలో పంటనష్టం వివరాలు ఇస్తూ గూడూరు మండలంలో ప్రాణ నష్టం జరిగినట్లు, పెద్ద వంగర మండలంలో చనిపోయిన పాడి పశువు వివరాలు అందించాలన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర సమాచారంతో నివేదికలు అందించాలన్నారు. అలాగే ఉద్యాన శాఖ పంట నష్టంపై నివేదిక అందజేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ ఆర్డీఓ లు కొమరయ్య, రమేష్, వ్యవసాయ ఉద్యానవన రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ లో ఆయుష్మాన్ భారత్ నమోదు




హైదరాబాద్ మార్చి 20 (యదార్థవాది) అత్తాపూర్ డివిజన్ లోని హైదర్ గూడ బీజేపీ కార్యాలయం వద్ద అయుష్మాన్ భారత్ కార్డుల నమోదు కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాచారి రాజశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదు లక్షల వరకు ఉచిత ఆరోగ్య భీమా అయుష్మాన్ భారత్ అందిస్తుంటే రాష్ట్ర లోని కెసిఆర్ ప్రభుత్వం సంబంధిత అధికారులతో ఉచితంగా నమోదు చేయించే కార్యక్రమం పెడితే బాగుండని అన్నారు. ఇలా ప్రైవేట్ వ్యక్తులకు అయిష్మాన్ భారత్ నమోదు కార్యక్రమ అవకాశం కల్పించారని వారు రోడ్డు లపై కౌంటర్ లు పెట్టుకుని ఒక్క వ్యక్తి కార్డుకు ఒక్కొక్క దగ్గర ఇష్టానుసారంగా రూపాయిలు 50 నుండి నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని తెల్ల రేషన్ కార్డు దారులు ఒక్క ఇంట్లో సగటున నలుగురు ఉంటే వారికి ఎంత భారమో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని తీసుకున్న డబ్బులకు రసీదు కూడా ఇవ్వకపోవడం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇది పద్ధతి కాదని ఇది అప్రజాస్వామికం అని కేంద్రం ప్రభుత్వం చేసేది ఒకటి రాష్ట్ర ప్రభుత్వం అవలింభిచేది ఇంకొకటని రాజశేఖర్ ఆందోళన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కాడెం సుధాకర్ సులిగె వెంకటేష్ సాయి యాదవ్ బీట్కూరి సతీష్ శులిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా విధులు

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశం**

మహబూబాబాద్ మార్చి 20 (యదార్థవాది) ప్రజావాణిలో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాధు దారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు సిఫారసు చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ వ్యవస్థపై బాధిత ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వర్తించాలి అని ఎస్పీ అన్నారు. ఫిర్యాధుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజూ పని దినాలలో ఉదయం 11 నుండి రెండు గంటల మధ్యలో ఫిర్యాధు దారులు వారి సమస్యల పరిష్కారం కోసం కలవ వచ్చని ఎస్పీఅన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు హాజరైనారు.

## కంటి వెలుగుపై జిల్లా అధికారి పుట్ల సమీక్ష



రామంతపూర్ మార్చి 20 (యదార్థవాది) కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. సోమవారం రామంతాపూర్ వార్డులో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరంలో ట్యాబ్ -1 , ట్యాబ్ -2 పనితీరును పరిశీలించారు. కార్యాచరణ, రికార్డులను పరిశీలించి, కంటి వెలుగు శిబిరాలకు ప్రజలను చైతన్యపరచాలని మరియు సమీకరించాలని మున్సిపల్ అధికారులు, ఆశలను ఆదేశించారు. జిల్లా అధికారి సందర్శించిన సమయంలో మొత్తం లబ్ధిదారులు - 69,16 రీడింగ్ గ్లాసెస్ అందజేశారు, మొత్తం ఆర్డర్ చేసిన ప్రిస్క్రిప్షన్ అద్దాలు - 05 ను సిఫార్సు చేసినట్లు ఆయన వెల్లడించారు.

## కేసీఆర్ చిత్రపటానికి సెర్ఫ్ ఉద్యోగుల పాలాభిషేకం




కారేపల్లి మార్చి 20 (యదార్థవాది) ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ను వర్తింపజేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోను జారీచేయడాన్ని హర్షిస్తూ కారేపల్లి మండల సెర్ఫ్ ఉద్యోగులు సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐకెపి ఏపిఎం సురేంద్రబాబు మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాలుగా వివిధ హోదాలలో విధులు నిర్వహిస్తున్న తమను గుర్తించిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు మా కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు.తమ చిరకాల కల నెరవేరేందుకు విశేష కృషి చేసిన మంత్రులు తన్నీరు హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇర్ప సుహాసిని, సెర్ఫ్ ఉద్యోగులు తుమ్మలపల్లి అనిల్, షేక్ సొందు, భూక్యా చైతన్య, బాలకృష్ణ, పగడాల పుష్ప, గౌసియా, రాజేశ్వరి, విజయలక్ష్మి, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తితిదే ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రావణం

**23 నుండి శ్రీమద్రామాయణ సప్తహ ప్రవచన యజ్ఞం**

కర్నూలు మార్చి 20 (యదార్థవాది) తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్తు, శ్రీరామాలయం సంయుక్తంగా నంద్యాల పట్టణం, ఎస్.బి.ఐ.కాలనీలోని శ్రీ రామాలయం నందు ఉగాది సందర్భంగా 22వ తేదీ సాయంత్రం బి.భార్గవ రామశర్మచే శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పంచాంగ పఠనం ఉంటుందని నిర్వాహకులు ప్రకటించారు. 23 నుండి 29 వరకు ప్రముఖ సంస్కృత పండితులు, ప్రముఖ వ్యాఖ్యాత డాక్టర్ దీవి హయగ్రీవాచార్యులుచే శ్రీమద్రామాయణ సప్తాహ ప్రవచన యజ్ఞాన్ని ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, శ్రీ రామాలయం కమిటి అధ్యక్షులు జి.బి. సుధాకర రెడ్డి, కార్యదర్శి ఎ.చంద్రశేఖర రెడ్డి, కోశాధికారి బి.సుబ్బన్న యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రామాలయం నందు ఉగాది, శ్రీరామ నవమి పర్వదినాలకు సంబంధించిన సాహిత్యాన్ని , కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, రాముడు, జి.మల్లికార్జున, విశ్రాంత కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ ధార్మిక ప్రవచకులు డాక్టర్ దీవి హయగ్రీవ చార్యులు, కమిటీ సభ్యులు న్యాయవాది శ్రీదేవి, పద్మాభవాని, లీలావతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ దిష్టి బొమ్మ దహనం

రామంతపూర్ మార్చి 20 (యదార్థవాది) మంత్రి కేటీఆర్ పిఏ తిరుపతిపై అసత్య ఆరోపణలు చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై నిరసన వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బి ఆర్ ఎస్ రాష్ట్ర యువజన నేత బోసాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో రామంతపూర్ లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు రాముడికి హనుమంతుడు తోడు అయితే ఈనాడు కేటీఆర్ కు తిరుపతి అనుక్షణం తోడుగా ఉంటూ పార్టీకి,కార్యకర్తలకు అనుసంధానకర్తగా తన కర్తవ్యాన్ని విజయవంతంగా నిర్వరిస్తూ తన పరిధిలో అందరికీ సహాయం చేయాలని చూసే వ్యక్తి మీద లేనిపోని ఆరోపణలు చేయడం దారుణమని పేర్కొన్నారు.ఓటుకు నోటు దొంగ ఇంతలా దిగజారి మాట్లాడడాన్ని నేను తీవ్రంగా బోసాని పవన్ కుమార్ ఖండించారు. ఆరోపణలు చేసే ముందు అన్ని తెలుసుకొని మాట్లాడాలని పోతారం గ్రామంలో 10 మంది కంటే ఎక్కువ మంది పరీక్షలు రాయ లేదని ఆధారాలతో సహా నిరూపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ యూత్, వి ఆర్ ఎస్ వి నాయకులు బోసాని పవన్ కుమార్, అరవింద్ గౌడ్, దినేష్ చెట్టుకురి, అద్వైత్ రెడ్డి, జి బి సాయి, ప్రశాంత్, నరేందర్, ఆకాష్, కృష్ణ, రాజేష్, సురేష్,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్ర పటానికి ఐకెపీ పాలాభిషేకం



పెద్ద శంకరంపేట మార్చి 20 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి ఉద్యోగులకు వేతనం పెంపుతో సోమవారం పెద్ద శంకరంపేట మండల పరిషత్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనంతో విధులు నివసిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వేతనం పెంచడంతో మా ఉద్యోగ కుటుంబాల తరఫున ముఖ్యమంత్రి కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, బారాస మండల పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఎంపిటీసీలు వీణ సుభాష్ గౌడ్, దత్తు, మండల రైతు అధ్యక్షులు సురేష్ గౌడ్, మండల్ కోఆప్షన్ నెంబర్ యాదుల్, పున్నయ్య, ఏపిఎం గోపాల్ ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.